యువత చూపు.. బీఆర్ఎస్ వైపు

క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరుతున్న తిమ్మాపూర్ మండల యువకులు (ఫైల్)

- గులాబీ దళంలో భారీగా చేరుతున్న యువకులు
- నియోజకవర్గ వ్యాప్తంగా మరింత పటిష్టమవుతున్న పార్టీ

తిమ్మాపూర్, అక్టోబర్ 12: యువత బీఆర్ఎస్ వైపు చూస్తున్నది. మానకొండూర్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా ఇటీవల కాలంలో వివిధ పార్టీలకు చెందిన యూత్‌తో పాటు ఇప్పటి వరకు ఏ పార్టీలో లేని యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ మరింత పటిష్టమవుతున్నది. పార్టీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున గులాబీ కండువా కప్పుకొంటుండగా.. ఇతర పార్టీలను కలవరపెడుతున్నది.

నియోజకవర్గంలో ఆరు మండలాలు మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట ఉన్నాయి. మొత్తం ఓటర్లు 2,18,413 ఉండగా ఇందులో 1,07,371 మంది పురుషులు, 1,11,041 మంది మహిళలు. ఇందులో 18-19ఏండ్ల మధ్యవారు 4,826, 20-29ఏండ్ల లోపు 40,781, 30-39 ఏండ్లలోపు 56,734, 40-49ఏండ్లలోపు 42,083, 50-59లోపువారు 32,468, 60-69లోపు వారు 23,549, 70-79లోపు 13,330, 80పైనున్న వారు 4,642 మంది ఓటర్లు ఉన్నారు. నూతన ఓటర్లతో కలుపుకొని 40ఏండ్లలోపు వారే సుమారు లక్ష మంది ఉండగా.. వీరిలో మెజార్టీగా బీఆర్ఎస్ వైపే చూస్తున్నారు.

యూత్‌లో క్రేజీ..

గతంతో పోలిస్తే బీఆర్ఎస్ పార్టీలో యూత్ క్రేజీ భారీగా పెరుగుతున్నది. కష్టపడితే మంచి రాజకీయ భవిష్యత్తుతో పాటు సంక్షేమ పథకాలు అండగా ఉంటాయన్న నమ్మకంతో యువత పార్టీ వైపు మొగ్గు చూపుతున్నది. బీఆర్ఎస్ వైపు యూత్ క్రేజీగా చూస్తుండగా.. వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కోసం పని చేయించుకోవడంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మండల నాయకులు సక్సెస్ అవుతున్నారు.

సోషల్ మీడియాలో ప్రచారం..

ఎన్నికలు సమీపిస్తున్న వేళ యువకులు సోషల్‌మీడియాలో ప్రచారం జోరు పెంచారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అభివృద్ధికి సంబంధించి సోషల్ మీడియాలో పోస్టులను చేస్తున్నారు. ఎక్కడ కార్యక్రమం జరిగినా వీడియోలను తయారు చేసి పార్టీ ఉన్నతికి కృషి చేస్తున్నారు.

ఓట్ల శాతం పెరిగే అవకాశం

పార్టీలో శ్రేణులు ఇప్పటికే బలంగా ఉన్నా.. యూత్ చేరికలతో గ్రామాల్లో మరింత జోష్ వస్తున్నది. నాయకులు, ప్రజాప్రతినిధుల సపోర్ట్‌తో పార్టీని ప్రజల్లోకి మరింత తీసుకెళ్తున్నారు. సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరిస్తున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నారు.

చిగురుమామిడి: బొమ్మనపల్లి పాఠశాలలో సంబురాల్లో విద్యార్థినులు, తదితరులు

శంకరపట్నం: ఆల్‌ప్రెడ్ నోబెల్ స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

- విద్యాలయాల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు
- ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడిన విద్యార్థినులు

తిమ్మాపూర్: బతుకమ్మలతో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది

మానకొండూర్, తిమ్మాపూర్/ శంకరపట్నం/ చిగురుమామిడి/ గన్నేరువరం, అక్టోబర్ 12: మానకొండూర్ మండల కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ, దసరా వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను మానకొండూర్ పెద్దచెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినుల కోలాటాలు అలరించాయి. సంస్కృతీసంప్రదాయాలను మర్చిపోవద్దని కరస్పాండెంట్లు బర్మయ్య, జితేందర్ ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో జరిగిన ముందస్తు బతుకమ్మ సంబురాల్లో డీజీఎం లక్ష్మణరావు, రీజినల్ ఇన్‌చార్జి రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, డీన్ విజయ్ కృష్ణ, ప్రైమరీ, పీపీటీ కోఆర్డినేటర్స్ విజయలక్ష్మి, నూరి, ప్రైమరీ, పీపీటీ ఇన్‌చార్జులు మమత, కృష్ణవేణి, ఏవో జ్యోతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ, దసరా సంబురాలు గురువారం ఘనంగా జరుపుకొన్నారు. ఆయా పండుగల విశిష్టతను ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు విద్యార్థులకు వివరించారు. ముల్కనూర్ ప్రాథమిక పాఠశాలలో సంబురాలకు ముఖ్య అతిథిగా ఎంఈవో కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి హాజరై విద్యార్థినులకు ముందస్తుగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని హైస్కూల్లో జరిగిన సంబురాల్లో పాఠశాల హెచ్ఎం బండ నరసింహారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మర్రి రాజు, మాజీ చైర్మన్ బరిగెల సదానందం, ఉపాధ్యాయులు, విద్యా వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరపట్నం మండల కేంద్రంలోని ఆల్‌ప్రెడ్ నోబెల్ స్కూల్ మైదానంలో భారీ బతుకమ్మను పేర్చి విద్యార్థినులు ఆడిపాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గన్నేరువరం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకల సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

మానకొండూర్: చాణక్య పాఠశాలలో బతుకమ్మలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

తిమ్మాపూర్: ఎస్ఎస్ఆర్ పాఠశాలలో బతుకమ్మలతో చిన్నారులు, కరస్పాండెంట్లు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రసమయి

గుండ్లపల్లిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రసమయి

గన్నేరువరం, అక్టోబర్ 12: మండలంలోని గుండపల్లి గ్రామానికి చెందిన ముల్కల సుజాత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యకుడు గంప వెంకన్న, నాయకుడు గూడెల్లి ఆంజనేయులు తదితరులున్నారు.

'ఎమ్మెల్యే రసమయిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం'

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 12: ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేద్దామని, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ వాల ప్రదీప్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గంగిపల్లిలో గురువారం బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ఇడుమాల సంపత్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ పథకాలను పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీని అందించేందుకు ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మానకొండూర్ సొసైటీ ఉపాధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రెడ్డి సంపత్ రెడ్డి, నాయకులు మాశం సాగర్, దొమ్మాట పరశురాములు, కాట నర్సయ్య, మూల కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అవార్డుకు పారునంది జలపతి ఎంపిక

పారునంది జలపతి

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 12: అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు పారునంది జలపతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ వెల్లడించారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జలపతి చేస్తున్న కృషిని గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 15న ఢిల్లీలో జరుగనున్న 4వ కాన్ఫరెన్స్‌లో అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. కాగా, జాతీయ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపన్న, జిల్లా అధ్యక్షుడు సాంబారి కొమురయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేశ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, రేణికుంట సర్పంచ్ బొయిని కొమురయ్య, రామకృష్ణకాలనీ సర్పంచ్ మీసాల అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వంతడుపుల సంపత్ జలపతిని అభినందించారు.

నూతన నియామకం

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 12: తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన సంగుపట్ల మల్లేశం నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియమానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకులకు మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

క్యాన్సర్‌పై అవగాహన

చిగురుమామిడి, అక్టోబర్ 12: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్‌పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణురాలు రమాదేవి హాజరై, క్యాన్సర్ కారకాలు, వ్యాధి లక్షణాలు, చికిత్స విధానం గురించి వివరించారు. అనంతరం మండల వైద్యాధికారి ధర్మానాయక్ మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు సందీప్ రెడ్డి, కార్తీక్, లక్ష్మీప్రసన్న, మాధురి, నిర్మల, సూపర్‌వైజర్లు హజిబాబా, చంద్రకళ, హేమలత, ఫార్మసిస్ట్ బింగి రామేశం, స్టాఫ్ నర్సులు భారతి, గాయత్రి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ మృతికి సంతాపం

శంకరపట్నం, అక్టోబర్ 12: మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పొన్నం శ్రీనివాస్ (56) బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందగా, గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సదాశివపల్లిలో గంజాయి పట్టివేత

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 12: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సదాశివపల్లిలో గురువారం రాత్రి ఓ యువకుడి నుంచి దాదాపు కిలో గంజాయి పట్టుకున్నట్లు మానకొండూర్ సీఐ రాజ్ కుమార్ తెలిపారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న సదరు యువకుడిని తనిఖీ చేయగా, గంజాయి లభ్యమైనట్లు చెప్పారు. మానకొండూర్ తహసీల్దార్ సీహెచ్ రాజు ఎదుట బైండోవర్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ శ్రీకాంత్, పోలీసులు, గిర్దావర్ సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.